# భారత చైతన్య యువజన పార్టీ



## రైతు చైతన్యం - యువజన పోరాటం

ఒక్క ఓటు **BCY పార్టీ - RCY పోరాటం** ఒక్క మాట

## విద్య: విలువలు - విజ్ఞానంతో కూడిన ప్రక్షాళన..

* ఇంటర్మీడియట్ వరకు పూర్తిగా ఉచిత విద్య, అమ్మాయిలకు డిగ్రీ, పీజీ (ఇంజనీరింగ్, మెడికల్ వరకు ఉచిత విద్య)
* ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు అన్నిటినీ ఒక "రెగ్యులేటరీ కమీషన్" పరిధిలోకి తీసుకొచ్చి ప్రైవేటు, కార్పొరేట్ విద్య దోపిడీని అడ్డుకోవడం కోసం ఒక కఠిన చట్టం రూపొందిస్తాం
* ఆరో తరగతి నుండి ప్రతి విద్యార్థికి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (IT), వ్యక్తిత్వ వికాస విద్య
* వారంలో అయిదు రోజులు మాత్రమే బడి ప్రతి శనివారం పిల్లలకు ఆటలు తప్పనిసరి, ప్రతి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఒక ఎకరం భూమి కేటాయించి, క్రీడా మైదానంగా అభివృద్ధి
* ప్రతి నియోజకవర్గంలో ఒక కేంద్ర అనుబంధ సీబీఎస్ఈ బడి..
* ప్రతి ఆరునెలలకు ఒకసారి ప్రతి విద్యార్థికి ఉచితంగా అన్నిరకాల ఆరోగ్య పరీక్షలు..
* ఎస్సి, ఎస్టీ, బీసీలతో సహా కులానికి సంబంధం లేకుండా పేద రైతు బిడ్డలకు "పూర్తిగా విదేశీ విద్య" ఖర్చు ప్రభుత్వమే భరిస్తుంది
* విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం (రాష్ట్రంలో ఎక్కడి నుండి ఎక్కడికైనా)
* బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ వసతి గృహాల విద్యార్థులను దత్తత తీసుకుని ఉద్యోగాలు వచ్చే వరకు ప్రభుత్వ సంరక్షణ

## వ్యవసాయం: RCY అండగా రైతుకి పండగ..

* రాష్ట్రంలోని ప్రతీ రైతుకి ఒక ఆవు
* ఇప్పుడున్న పంట రుణాలు మొత్తం పూర్తిగా మాఫీ
* కౌలు రైతుల కోసం ప్రత్యేక చట్టం, కౌలు పూర్తిగా ప్రభుత్వమే చెల్లిస్తుంది
* రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న నీటి ప్రాజెక్టుల పూర్తి, అవి పూర్తయ్యే వరకు ఆయకట్టు రైతులకు ఏడాదికి రూ. 10 వేలు చెల్లింపు
* "RCY రైతన్న ప్రోత్సాహక నిధి" ద్వారా చారిత్రాత్మక సాయం రైతు పండించే ప్రతీ పంట విలువలో పదిశాతం ఇన్ పుట్ సబ్సిడీ అందజేత

[ రాష్ట్రంలోని రైతులందరూ ఏడాదిలో దాదాపు రూ. లక్ష కోట్ల విలువైన పంటను ఉత్పత్తి చేస్తే.. వారికి ప్రభుత్వం తరపున రూ. 10 వేల కోట్లు ఇన్ పుట్ సబ్సిడీగా పంపిణీ ]

* వ్యవసాయానికి కూలీల కొరత లేకుండా ఉపాధిహామీ పథకం అనుసంధానం కోసం కేంద్రానికి సిఫార్సు చేసి, అమలుకు పోరాటం చేస్తాం
* 50 మంది రైతులను ఒక యూనిట్ గా ఏర్పాటు చేసి ప్రతి గ్రూపుకి ఒక ట్రాక్టర్, స్ప్రేయర్, ఇతర ముఖ్యమైన వ్యవసాయ పనిముట్లు ఉచితం
* రాష్ట్రంలో నాలుగు వ్యవసాయ విశ్వవిద్యాలయాలు ఏర్పాటు
* వ్యవసాయ ఆధారిత పరిశ్రమల కోసం ప్రత్యేక పారిశ్రామిక విధానాలు (రాయితీ, ప్రోత్సాహం)
* పాల డెయిరీలను ప్రైవేటు రంగం నుండి సహకార రంగంలోకి తీసుకొచ్చి.. రైతుల భాగస్వామ్యంతో ప్రతీ మండలంలో ఒక డెయిరీ ఏర్పాటు

### "ఒక్క ఆలోచన.. ఒక్క మాట.. ఒక్క ఓటు..
### "సామాన్యుడి స్వరం.. ప్రజా రాజకీయ గళం"

For More Information & Suggestions Visit Website: www.bcyparty.org Email: president@bcyparty.org

# భారత చైతన్య యువజన పార్టీ



## రైతు చైతన్యం - యువజన పోరాటం

ఒక్క ఓటు **BCY పార్టీ - RCY పోరాటం** ఒక్క మాట

### వైద్యం: ఆరోగ్య ఆంధ్ర - దోపిడీకి అడ్డుకట్ట..

* ప్రభుత్వ, ప్రైవేటు సంబంధం లేకుండా ప్రతి ఆసుపత్రిని "రెగ్యులేటరీ కమీషన్" పరిధిలోకి తీసుకువచ్చి.. ప్రతి పౌరుడికీ రూపాయి కూడా ఖర్చు లేకుండా సమస్త ఉచిత వైద్యం (ఆరోగ్య ఆంధ్ర)
* రాష్ట్రంలోని ప్రతీ వ్యక్తికి రూ. 5 లక్షల ప్రమాద బీమా ఉచితం, అంటే ప్రతి వ్యక్తి తరపున ఏటా ప్రీమియం ఇన్సూరెన్స్ కంపెనీలకు ప్రభుత్వమే చెల్లిస్తుంది
* అన్ని రకాల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించేలా ప్రతి నియోజకవర్గంలో ఒక ఆరోగ్య పరీక్ష కేంద్రం

### యువత: మీ భవిత మా బాధ్యత..

* ప్రతీ జిల్లాలో నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఏర్పాటు డిగ్రీ పూర్తి చేసిన ప్రతి విద్యార్థికి "ఉద్యోగ భరోసా" అంటే ఉద్యోగం వచ్చే వరకు ఉచిత వసతి, ఆహారం, నెలకు రూ. 2500/-
* యువత కోసం అయిదేళ్ల ప్రత్యేక ప్రణాళిక యువజన & ఉపాధి పేరిట ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు
* 6 నెలలకు ఒకసారి అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీల భర్తీ ప్రతి మూడు నెలలకు "ఉద్యోగాల సంబరం" నిర్వహణ ద్వారా ప్రయివేటు సంస్థలలో ఉద్యోగాల కల్పన
* ఏటా కనీసం 1000 స్టార్టప్‌లు నెలకొల్పి, 50 వేల మందికి ఉద్యోగాలు వచ్చేలా శిక్షణ, ప్రోత్సాహం
* యువ పారిశ్రామిక వేత్తలకు ప్రత్యేక రాయితీలు
* ప్రతి జిల్లా కేంద్రంలో డిఫెన్స్ అకాడమీ
* చైనా తరహాలో పారిశ్రామిక విధానాన్ని అమలు చేయడం ద్వారా ప్రతి ఇంటిని ఒక చిన్న తరహా పరిశ్రమగా చేయడం అందుకు తగిన శిక్షణ, రాయితీలు అందజేత
* BCY పార్టీలో తొలి ప్రాధాన్యత యువతకే

### దేవాలయాల పరిరక్షణ - స్వతంత్ర ప్రతిపత్తి..

* దేవాదాయ శాఖను పూర్తిగా రద్దు చేసి ప్రతి ఆలయానికి రాజకీయ ప్రమేయం లేని ధర్మకర్తలు, అర్చకులతో కూడిన కమిటీల ఏర్పాటు
* తిరుమల సహా రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో ముఖ్యమంత్రి నుండి సాధారణ భక్తుల వరకు అందరికీ ఒకే దర్శన విధానం
* తిరుమలలో మిరాశీ వ్యవస్థలో మార్పులు చేసి పునరుద్ధరించడంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని దేవాలయాల్లో మిరాశీ వ్యవస్థను ప్రవేశ పెట్టడం
* తిరుపతి నుండి తిరుమల కొండపైకి, కిందకు పూర్తిగా ప్రయాణం ఉచితం
* అన్ని దేవాలయాలకు ప్రవేశ రుసుము, టోల్ ఫీజు పూర్తిగా ఎత్తి వేయడం
* దేవాదాయ, వక్ఫ్, మిషనరీ భూములకు పూర్తి రక్షణ, ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉన్న భూములను స్వాధీనం చేసుకోవడం

**"ఒక్క ఆలోచన.. ఒక్క మాట.. ఒక్క ఓటు..**

**"సామాన్యుడి స్వరం.. ప్రజా రాజకీయ గళం"**

For More Information & Suggestions Visit Website: www.bcyparty.org Email: president@bcyparty.org

# భారత చైతన్య యువజన పార్టీ



## రైతు చైతన్యం - యువజన పోరాటం

**ఒక్క ఓటు** **BCY పార్టీ - RCY పోరాటం** **ఒక్క మాట**

## బలహీన వర్గాలు: బలం పెంచే సంస్కరణలు..

* జాతీయ, రాష్ట్ర స్థాయిలో గత అధ్యయనాల (మురళీధరన్ కమీషన్) మేరకు బీసీలకు 44% రిజర్వేషన్లు (విద్య, ఉద్యోగాల్లో) అమలు
* బీసీలకు చట్టసభల్లో 50% సీట్లు.. ఇప్పటి వరకు చట్టసభలకు వెళ్లని కులాలకు ప్రాధాన్యం, చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కోసం పోరాటం
* బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు
* బీసీలకు కోసం ప్రత్యేక రక్షణ చట్టం
* అన్ని కులాల గణన.. సంఖ్య ఆధారంగా ప్రాధాన్యత
* బీసీ విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రత్యేక విశ్వవిద్యాలయం
* మైనింగ్ ఆదాయంలో వడ్డెరలను, మద్యం ఆదాయంలో గౌడ, శెట్టి బలిజలను, టెక్స్ టైల్స్ ఆదాయంలో చేనేతలను, సహకార డెయిరీల ఆదాయంలో యాదవులను భాగస్వాములను చేసి కుల వృత్తులకు పూర్తి సహకారం అందిస్తాం
* నాయీ బ్రాహ్మణ, విశ్వ బ్రాహ్మణ, రజక, కుమ్మరి, జంగాలు, బెస్త, గాండ్ల, కురువ ఇలా ప్రతీ బీసీ కులాల వృత్తులను ఆదుకుని, ప్రోత్సాహం అందించడమే బీసీవై పార్టీ లక్ష్యం
* తమిళనాడు తరహాలో మాదిగలకు 3% రిజర్వేషన్ అమలు
* చేనేతలకు GST ప్రభుత్వం భరిస్తుంది
* వాల్మీకి బోయలను ఎస్టీల్లో చేర్చడం
* ప్రైవేటు రంగంలో బీసీ, ఎస్సి, ఎస్టీ, మైనారిటీలకు 50% రిజర్వేషన్
* ముస్లింలకు 5 ఎమ్మెల్యే సీట్లు కేటాయింపు
* రాష్ట్రంలోని 5 ప్రాంతాల్లో ఉర్దూ కళాశాలలు ఏర్పాటు (పుంగనూరు, కడప, నంద్యాల, కర్నూలు, గుంటూరు)
* ప్రతి మండలానికి అయిదుగురు లాయర్లను నియమించి.. ప్రజలకు ఉచిత న్యాయ సేవలు
* రాష్ట్రంలో ప్రతి దళిత కుటుంబానికి రెండు ఎకరాల భూ పంపిణీ

## కార్మిక, కీలక వర్గాలకు అండగా..

* వికలాంగులకు రూ. 5111/- వేలు పింఛన్
* హిజ్రాలకు 2555/- పెన్షన్
* వ్యక్తిగత నిర్మాణాలు చేపట్టే వారికి ఇసుక పూర్తిగా ఉచితం
* ఇనుము, సిమెంట్ ధరల్లో సిండికేట్ వ్యవస్థను నియంత్రించి నామమాత్రపు ధరలకే అందిస్తాం
* రాష్ట్రంలోని 30 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వ పరంగా గుర్తింపు కార్డులు ఏడాదిలో మూడు నెలలు (జూలై, ఆగష్టు, సెప్టెంబర్) ప్రతి కుటుంబానికి రేషన్, నిత్యావసరాలు పంపిణీ
* అగ్రిగోల్డ్ వంటి ఆర్థిక కుంభకోణాల్లో నష్టపోయిన వారికి పూర్తిగా న్యాయం

## మీడియా: ప్రభుత్వ - ప్రజా వారధి..

* అర్హులైన ప్రతీ మీడియా ప్రతినిధికి అక్రిడేషన్ కార్డులు
* 15 ఏళ్లకు పైగా అనుభవం ఉన్న జర్నలిస్టులకు పెన్షన్లు
* పూర్తి ఉచితంగా ఇంటి స్థలాలు పంపిణీ

## పోలీసులు - RCY అండగా..

*పోలీసు శాఖలో పూర్తి స్థాయి నియామకాలు చేపట్టి.. పోలీసు సిబ్బందికి వారానికి రెండు సెలవులు.
* హోమ్ గార్డులకు రెగ్యులర్ పని వేళలు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు కనీస వేతనం రూ. 28 వేలు

For More Information & Suggestions Visit Website: www.bcyparty.org Email: president@bcyparty.org

# భారత చైతన్య యువజన పార్టీ



## రైతు చైతన్యం - యువజన పోరాటం

ఒక్క ఓటు **BCY పార్టీ - RCY పోరాటం** ఒక్క మాట

## మహిళలు: మహిళామణి - మహిళే రాణి..

* ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 50% కేటాయింపు
*"వనితకు వందనం" కార్యక్రమం ద్వారా మహిళలకి ఆరోగ్య భరోసా, ఆర్థిక భద్రత, ఆత్మరక్షణ, అన్ని విధాలా ఆసరా
* స్త్రీలలో పోషకాహార లోపం, రక్తహీనత సమస్యలను అధిగమించడానికి నెలకు రూ. 1000 విలువైన "RCY హెల్త్ కిట్"
* తమ పిల్లలను ఆర్మీకి పంపించే తల్లులకు నెలకు రూ. 2500 ప్రోత్సాహకం
* మహిళలకు BCY పార్టీలో పెద్దపీట పార్టీలో 60 శాసనసభ స్థానాలు, 7 లోక్ సభ స్థానాలు మహిళలకు కేటాయింపు
* డ్వాక్రా గ్రూపుకి రూ. 5 లక్షలు వడ్డీలేని రుణాలు
* ఆడపిల్లలకు డిగ్రీ, పీజీ వరకు ఉచిత విద్య
* మహిళా ఉద్యోగులకు ప్రత్యేక రక్షణ చట్టం
* మహిళలకు ప్రత్యేక బడ్జెట్
* అంగన్ వాడిలకు రూ. 20 వేలు, ఆయాలకు రూ. 13 వేలు వేతనం అమలు
* మహిళా పారిశ్రామిక వేత్తలకు ప్రత్యేక రాయితీలు
* డ్వాక్రా మహిళలకు 100% జీవిత బీమా సౌకర్యం
* పేద, మధ్యతరగతి కుటుంబాలకు నిత్యావసర ధరాభారం కాకుండా.. ప్రతి నియోజకవర్గంలో మహిళల కోసం ప్రత్యేకంగా మార్ట్ ఏర్పాటు చేసి, ప్రతి నెలా రాయితీలో సరుకులు
* ప్రభుత్వ మహిళా ఉద్యోగులకు ప్రతినెలా 3 ఐచ్ఛిక సెలవులు (నెలలో ఎప్పుడైనా వాడుకోవచ్చు)

## ఉద్యోగులు: రాష్ట్ర రథ సారథులు..

* సీపీఎస్ రద్దు.. ఓల్డ్ పెన్షన్ స్కీం అమలు
* వారంలో 5 రోజులే పనిదినాలు
* ప్రస్తుతం 2 లక్షలు ఉన్న ఉద్యోగుల ఆరోగ్య బీమాలో అపరిమితం.. ఎంతైనా వాడుకోవచ్చు
* ఏటా వారం రోజులు ఉద్యోగులకు ఫ్యామిలీ టూర్ అలవెన్స్, అదనపు సెలవులు
*ఉపాధ్యాయులకు పని ఒత్తిడి తగ్గించి, కేవలం బోధనలకు మాత్రమే వినియోగిస్తాం పూర్తిస్థాయిలో బోధనేతర సిబ్బంది నియామకం
* అంగన్ వాడిలకు రూ. 20 వేలు, ఆయాలకు రూ. 13 వేలు వేతనం అమలు
* అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు పెంపు కనీస వేతనం రూ. 20 వేలు ఉండేలా చట్టం, ప్రభుత్వ ఉద్యోగులకు ఉండే అన్ని పథకాలు వర్తింపు
* ప్రభుత్వ మహిళా ఉద్యోగులకు ప్రతినెలా 3 ఐచ్ఛిక సెలవులు (నెలలో ఎప్పుడైనా వాడుకోవచ్చు)
* రాష్ట్రంలోని 2.64 లక్షల మంది వాలంటీర్లకు వేతనం రూ. 15 వేలకు పెంపు.. ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే అన్ని సౌకర్యాలు వాలంటీర్లకు వర్తింపు

"ఒక్క ఆలోచన.. ఒక్క మాట.. ఒక్క ఓటు.. ఒక్క రూపాయి"

**మీకు తోచిన విరాళం పంపించండి - పార్టీనీ నిలబెట్టండి**

**Bank Account Detals: HDFC Bank, A/C No. 99999642266666, IFSC code HDFC0002413**

"సామాన్యుడి స్వరం.. ప్రజా రాజకీయ గళం" G Pay Paytm 9642266666

For More Information & Suggestions Visit Website: www.bcyparty.org Email: president@bcyparty.org